# Official Spokesperson's response to media queries on the incident of desecration of the sanctity of Gurudwara Shri Darbar Sahib in Pakistan

November 30, 2021

# పాకిస్థాన్‌లో ఉన్న శ్రీ దర్బార్ సాహిబ్ గురుద్వారా యొక్క పవిత్రతను మంటగలిపిన సంఘటనకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

నవంబర్ 30, 2021

**పాకిస్థాన్‌లోని శ్రీ దర్బార్ సాహిబ్ గురుద్వారా యొక్క పవిత్రతను మంటగలిపిన సంఘటనకు సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“పాకిస్థాన్ మోడల్ అలాగే దుస్తుల బ్రాండ్, కర్తార్‌పూర్‌లోని శ్రీ దర్బార్ సాహిబ్ గురుద్వారా యొక్క పవిత్రతను మంటగలిపిన సంఘటనపై మా తీవ్రమైన ఆందోళనను తెలియజేయడం కోసం పాకిస్థాన్ చార్జ్ డి'అఫైర్స్ (దౌత్య ప్రతినిధి)ని నేడు పిలిపించడం జరిగింది.

ఈ ఖండించదగిన సంఘటన అనేది భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిక్కు వర్గాలందరి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేశాం. పాకిస్థాన్‌లో పదేపదే జరుగుతున్న ఇటువంటి అపవిత్రం చేసే సంఘటనలు అలాగే మైనారిటీ వర్గాల యొక్క మతపరమైన ప్రార్థనా ప్రదేశాలను అగౌరవపరిచే సంఘటనలు, ఈ వర్గాల మతవిశ్వాసాల పట్ల గౌరవం లేకపోవడాన్ని ఎత్తిచూపుతోంది.

పాకిస్థాన్ సంస్థలు ఈ విషయంపై నిజాయితీగా విచారణ జరిపి, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకుంటాయని మేము ఆశిస్తున్నామన్న విషయాన్ని కూడా తెలియజేయడం జరిగింది.”

**న్యూఢిల్లీ**
**నవంబర్ 30, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.